క్లుప్తంగా

శివాలయంలో న్యాయమూర్తి పూజలు



పూజలో నాయమూర్తి వినోద్ కుమార్

దుద్యాల్: మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో నూతనంగా నిర్మించిన కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో బంజరాహిల్స్ కోర్టు నాయమూర్తి వినోద్ కుమార్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. బిల్వష్టకం, శివాష్టక పఠనం చేశారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసి మంగల హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

ఒకే భవనంలో రెండు కార్యాలయాలు



రెండు ప్రభుత్వ కార్యాలయాలు నిర్వహిస్తున్న భవనం

దౌల్తాబాద్: మండలంలోని చంద్రకల్ గ్రామంలో ఒకే భవనంలో రెండు కార్యాలయాలు కొనసాగుతున్నాయి. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో రెండు గదులున్నాయి. ఓ గదిలో పంచాయతీ కార్యాలయం, మరో గదిలో పల్లెదవాఖాన కొనసాగుతుంది. దీంతో ప్రతీరోజు ఆయా పనుల నిమిత్తం ఇక్కడికి వచ్చే వారికి ఇబ్బందులు తప్పడంలేదు. కొన్నేళ్లుగా కొనసాగుతున్న ఈ పంచాయతీ భవనంలో ఇటీవల పల్లెదవాఖాన పేరుతో ఒకగదిలో రోగులకు చికిత్స నిర్వహిస్తున్నారు. దీంతో ఇక్కడికి వచ్చేవారికి సమస్యలు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి పల్లెదవాఖానకు సొంత భవనం ఏర్పాటు చేయించాలని కోరుతున్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి



బూత్ సభ్యులకు నియామక పత్రాలు అందజేస్తున్న నందు తదితరులు

బంట్వారం: స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బీజేపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ వడ్ల నందు పేర్కొన్నారు. శనివారం కోట్‌పల్లి మండలంలోని రాంపూర్‌లో బూత్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సాయిచరణ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మహేశ్, ఆనందం, కృష్ణ, మల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మహిపాల్, లాల్‌రెడ్డి, రాజు, జగన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధారూరులో బీజేపీ బూత్ కమిటీల ఏర్పాటు

ఎన్నికల పరిశీలకులుగా కేంద్ర బీజేపీ సభ్యుడు పేరాల శేఖర్



పాండునాయక్‌కు నియామక పత్రం అందిస్తున్న పేరాల శేఖర్

ధారూరు: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలంటే ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేస్తూ కేంద్ర పథకాలను ప్రజల చెంతకు తీసుకెళ్లాలని కేంద్ర పరిశీలకులు పేరాల శేఖర్ పిలుపునిచ్చారు. ధారూరు మండలంలోని పీసీఎంతండా, గురుదోట్ల, అంపల్లి గ్రామాల్లో శనివారం బీజేపీ బూత్ కమిటీల ఎన్నికలను నిర్వహించారు. ఈ గ్రామాలకు బూత్ కమిటీ అధ్యక్షులుగా పాండునాయక్, శివకుమార్, అనంతయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ ఉన్నతంగా తీర్చిదిద్దడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎం.రమేశ్, సీనియర్ నాయకులు పాండుగౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్‌రెడ్డి, మండల ఎన్నికల అధికారి రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రయివేటుకే మొగ్గు!

- ప్రభుత్వ కేంద్రాల్లో ధాన్యం అమ్మడానికి రైతుల వెనుకంజ
- ఆంక్షలు లేవు, ఎక్కడైనా విక్రయించొచ్చు: అధికారులు



ధాన్యాన్ని సంచుల్లో నింపుతున్న రైతు

దౌల్తాబాద్: రైతులు వానాకాలంలో పండించిన ధాన్యాన్ని ఎక్కువగా ప్రయివేటు వ్యాపారులకే అమ్మేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యాన్ని విక్రయించడానికి అంతగా ఆసక్తి చూపడంలేదు. ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి రూ.500లు బోనస్ ఇస్తున్నా ప్రయివేటుకే మొగ్గుచూపుతున్నారు.

ఎక్కువ ధర ఇస్తుండడంతో ఆసక్తి..

మండలంలోని వివిధ గ్రామాల్లో వానాకాలం సీజన్‌లో సుమారు వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. దీంట్లో సన్నరకం, దొడ్డురకం వేశారు. ప్రస్తుతం పంట చేతికొచ్చింది. రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. పీఏసీఎస్ ఆధ్వర్యంలో 11 కేంద్రాలు, ఐకేపీ ఆధ్వర్యంలో 2 కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులనుంచి ధాన్యం కొనుగోలు ప్రారంభించింది. ఈ క్రమంలో రైతులకు మాత్రం తమ ఇష్టం వచ్చిన కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవచ్చని అధికారులు సూచిస్తున్నారు. దీంతో రైతులు తమ వెసులుబాటును బట్టి ధాన్యాన్ని విక్రయించుకుంటున్నారు.

తేమ పేరుతో ఇబ్బందులు..

ప్రభుత్వం దొడ్డు రకానికి మద్దతు ధర రూ.2,300, సన్నరకానికి రూ.2,320 అందిస్తుంది. తేమలేకుండా ఆరబెట్టిన ధాన్యానికే మద్దతు ధర లభిస్తుంది. ప్రయివేటు వ్యాపారులు అవన్నీ లేకుండానే దొడ్డు రకానికి రూ.2,150నుంచి రూ.2,200, సన్నరకానికి రూ.2,200 వరకు కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు ప్రైవేట్ వ్యాపారుల వైపే మొగ్గు చూపుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో తేమపేరుతో పాటు తరుగు ఇతర కారాణాలు చెబుతున్నారని, అందుకే తాము ఎక్కువగా వ్యాపారులకు అమ్ముకుంటున్నట్లు రైతులు పేర్కొంటున్నారు.

"ప్రయివేటుకే అమ్ముకున్నా



ఎకరా పొలంలో సన్నరకం ధాన్యాన్ని సాగు చేశాను. కొంత తినడానికి ఉంచుకుని మిగిలింది ప్రయివేటు వ్యాపారులకు అమ్ముకున్నా. కొనుగోలు కేంద్రాల్లో తేమ పేరుతో చాలా ఇబ్బందులు పడాలి. పూర్తిగా ఆరలేదంటూ ఆలస్యం చేస్తారు. వర్షాలు కురుస్తాయనే భయంతో వెంటనే అమ్మేశాను.

– జగన్, రైతు, దౌల్తాబాద్

పరిగి అభివృద్ధే లక్ష్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి: పరిగి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యమని ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా పరిగి నియోజకవర్గ అభివృద్ధికి సుమారు రూ.7,333 కోట్ల రూపాయలను సంక్షేమ పథకాలకు కేటాయించామన్నారు. పూడూర్ మండలంలో నేవీరాడర్ ఏర్పాటు కోసం రూ.3,100 కోట్లు, రైల్వే లైన్ల పనుల కోసం రూ.3,600 కోట్లు మంజూరయ్యాయన్నారు. నియోజకవర్గంలో రూ.232 కోట్లతో పలు అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. ప్రతి గ్రామంలో వీధి వీధిన సీసీ రోడ్డు పనులు నిర్వహించామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఆదివారం పరిగి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, సీతక్క, కొండ సురేఖ హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు లాల్‌కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డపల్లి కృష్ణ, దోమ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందజేయాలి

మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు

తాండూరు: మెరుగైన వైద్యం అందజేయాలని మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేర్కొన్నారు. అస్వస్థతకు గురై మాతాశిశు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికలను మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు, బీజేపీ నాయకులు శనివారం పరామర్శించారు. ఆసుపత్రిలో విద్యార్థులకు అందుతున్న వైద్య సేవలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యు.రమేష్‌కుమార్, గాజుల శాంత్‌కుమార్, బాలి శివకుమార్, విజయభాస్కర్, కృష్ణముదిరాజ్, సందీప్‌కుమార్ పాల్గొన్నారు.



బాలికను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు, బీజేపీ నాయకులు

భక్తి మార్గంతోనే ముక్తి

మున్సిపల్ చైర్మన్ అశోక్‌కుమార్

పరిగి: భక్తి మార్గంతోనే ముక్తి లభిస్తుందని మున్సిపల్ చైర్మన్ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలో మాదారం గ్రామంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ముఖ్యంగా యువత ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అరవింద్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్‌రెడ్డి, మాణిక్యం, రాములు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలో నాయకులు

సీసీఐ కార్మికుల పక్షాన పోరాడుతాం

తాండూరు రూరల్: మండల పరిధిలోని కరన్‌కోట్ గ్రామ శివారులోని కేంద్ర ప్రభుత్వ రంగసంస్థ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ)లో పని చేస్తున్న కార్మికుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజ్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరక్టర్ జర్నప్పలు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నా



మాట్లాడుతున్న పురుషోత్తంరెడ్డి

తాండూరు రూరల్: సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం వికారాబాద్ జిల్లా కేంద్రాంలో సమ్మె నిర్వహించారు. వారికి తాండూరు మండల పీఆర్‌టీయూ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి మట్లాడారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యూలరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

రెండు రోజులుగా తాగునీటి సరఫరా బంద్

ట్యాంకర్ ద్వారా సరఫరా చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

దుద్యాల్: మండలంలోని హస్నాబాద్ గ్రామంలో రెండు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గ్రామ సమీపంలోని జాతీయ రహదారిని తవ్వుతుండగా గ్రామానికి సరఫరా చేసే ప్రధాన పైపులైన్ పగిలిపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. ఈ విషయంలో అధికారులు పైప్‌లైన్లను మరమ్మతు చేయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో గ్రామాల్లో నీటి సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. చుట్టుపక్కల ఉన్న ప్రయివేటు బోరుల నుంచి నీటిని పట్టుకుంటున్నామని తెలిపారు. హస్నాబాద్ గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది శనివారం ఓ కాలనీలో ట్యాంకర్ సహాయంతో నీటి సరఫరా చేశారు. ఆదివారం కూడా నీటి సరఫరా చేయకపోతే తమకు ఇబ్బందులు తప్పవని వారు ఆవేదన వెలిబుచ్చారు. ఈ సమస్యను ఉన్నతాధికారులు వెంటనే పరిష్కరించాలని గ్రామస్థులు కోరారు.



ట్యాంకర్ నుంచి నీటిని పట్టుకుంటున్న గ్రామస్తులు

నేడు మల్లికార్జునస్వామి జాతర

విద్యుత్ దీపాలతో వెలిగిపోతున్న ఆలయం

తాండూరు రూరల్: మండల పరిధిలోని గౌతపూర్ గ్రామంలో మల్లికార్జునస్వామి దేవాలయ జాతర నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం బోనాలు, మల్లికార్జున స్వామికి గంగస్నానం అనంతరం స్వామి వారిని పల్లకిలో ఊరేగిస్తారని తెలిపారు. భక్తులు ఈ జాతరకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.



విద్యుత్‌దీపాలతో వెలుగుతున్న దేవాలయం

విద్యార్థులకు పౌష్టికాహారం వడ్డించాలి



తాండూరు రూరల్: జినుగుర్తి మైనార్టీ బాలుర వసతి గృహంలో విద్యార్థులతో భోజనం చేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ సందీప్



నవాబుపేట: విద్యార్థులకు పెరిగిన చార్జీలను చూపిస్తున్న తహసిల్దార్ జైరాం, ఎస్ఐ అరుణ్‌కుమార్



కొడంగల్ రూరల్: ఎస్సీ బాలుర హాస్టల్‌లో మాట్లాడుతున్న విద్యార్థి సాయికుమార్

ప్రతిరోజు సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు పౌష్టికాహారం వడ్డించాలని అధికారులు పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గంలోని గురుకుల హాస్టళ్లను ఎంపీడీఓలు, తహసీల్దార్లు, పోలీస్ అధికారులు సందర్శించి నూతన మెనూ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వడ్డించాలన్నారు. అనంతరం వారు వివిధ హాస్టళ్లలో విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. ప్రభుత్వం కాస్మోటిక్ డైట్ చార్జిలు పెంచినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



కొడంగల్: మెనూ ప్రారంభిస్తున్న తిరుపతిరెడ్డి



బొంరాస్‌పేట: మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న తహసీల్దారు పద్మావతి



దుద్యాల్: వంట వండే సిబ్బందితో మాట్లాడుతున్న తహసీల్దార్ కిషన్



దోమ: ఎస్సీ హాస్టల్‌లో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీఓ మహేశ్‌బాబు



పూడూరు హాస్టల్‌లో విద్యార్థులతో భోజనం చేస్తున్న తహసీల్దార్ భరత్‌గౌడ్



కుల్కచర్ల: బండవెల్కిచర్ల ఆశ్రమ పాఠశాలలో మెనూ ప్రారంభిస్తున్న అధికారులు



ధారూరు: విద్యార్థులతో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి మల్లేశం



బషీరాబాద్ బీసీ హాస్టల్‌లో భోజనం చేస్తున్న హసీల్దార్ వెంకటేశ్



మోమిన్‌పేట: ఎస్సీ హాస్టల్‌లో పరిశీలిస్తున్న తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి



బంట్వారం: విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న నాయకులు

కేసుల సత్వర పరిష్కారానికే లోక్‌అదాలత్

కొడంగల్ రూరల్: కేసుల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం జాతీయ మెగా లోక్ అదాలత్‌ను నిర్వహిస్తోందని మున్సిఫ్‌కోర్టు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శ్రీరామ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మున్సిఫ్‌కోర్టు ఆవరణలో జాతీయ మెగా లోక్ అదాలత్‌లో పలు కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా కక్షిదారులనుద్దేశించి ఆయన మాట్లాడారు. క్షణికావేశంలో చేసిన తప్పులకు సంబంధించిన కేసులు, చిన్నచిన్న కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవడంతో డబ్బు, సమయం ఆదా అవుతుందన్నారు. అనంతరం జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో 49కేసులను పరిష్కరించినట్లు కోర్టు సిబ్బంది తెలిపారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులకు సంపూర్ణ మద్దతు

జిల్లా శాఖ గౌరవ అధ్యక్షుడు వెంకట్‌రామ్‌రెడ్డి



చెక్కు అందసేస్తున్న వెంకట్‌రామ్‌రెడ్డి

బషీరాబాద్: సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగుల పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు పీఆర్‌టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్‌రామ్‌రెడ్డి ప్రకటించారు. ఎస్ఎస్ఏ కిందా పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. శనివారం తాండూరు నియోజకవర్గం పక్షాన రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వెంకట్‌రామ్‌రెడ్డి మాట్లాడుతూ..సమగ్రశిక్షాఅభియాన్ కిందా పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతీ ఉద్యోగికి జీవిత బీమా కిందా రూ.10లక్షలు, ఆరోగ్య బీమా కిందా రూ. 10లక్షల బెనిఫిట్స్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.